# ఘనంగా ఎస్టీయు 80వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనంతపురం,జూన్09.అక్షర టైమ్స్:** ఎస్టీయు జిల్లా కార్యాలయం నందు రాష్ట్రోపాధ్యాయ సంఘం 80వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయు జెండాను జిల్లా, రాష్ట్ర ముఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయు సంఘం కోసం నిర్విరామంగా కృషి చేసిన ఉద్యమ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి మాట్లాడుతూ.. గత 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎస్టీయు ముందంజలో ఉందని, రీ గ్రూప్ స్కేల్స్ సాధించడంలో పి ఆర్ సి ల సాధనలో, అప్రెంటిస్షిప్ రద్దుకు, 2003 డి ఎస్ సి వారికి ఓపిఎస్ అమలుకు ఎస్టీయు నిర్విరామంగా కృషి చేసిందని అన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ విషయంలో మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అలా కాని పక్షంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి, మాన్యువల్ గా పరీక్ష నిర్వహించి అర్హత మార్కులు తగ్గించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎస్టీయు నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు వి.రాజశేఖర్ రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.మల్లికార్జున, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గౌడుగు ప్రభాకర్, జిల్లా కార్యదర్శి గండికోట నారాయణ స్వామి, జిల్లా నాయకులు ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com



తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# ప్రతి ఇంటిని బీఎల్ఏలు సమగ్రంగా మ్యాపింగ్ చేయాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన
- ఎస్ఐఆర్ పై ఆత్మకూరు, అనంత రూరల్ నాయకులకు అవగాహన
- క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచన
- ప్రతి ఓటు కీలకమన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్




**అనంతపురం,జూన్09.అక్షర టైమ్స్:** మరో వారం రోజుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలుకానున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో బీఎల్ఏలు ప్రతి ఇంటిని సమగ్రంగా మ్యాపింగ్ చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల నాయకులకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించారు. అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులోని బి.వి.ఎస్ ఫంక్షన్ హాల్లో ఆత్మకూరు మండల నాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల నాయకులకు రాప్తాడులోని టీడీపీ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతో పాటు మండల ముఖ్యనాయకులు పాల్గొనగా.. ఎస్ఐఆర్ పై వారికి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దిశానిర్దేశం చేశారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఈనెల 15వ తేది నుంచి ప్రారంభమవుతుందని, క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారని చెప్పారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేయాలన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే మనకు సంబంధించిన ఓట్లు పోయే ప్రమాదం ఉందన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకుని పని చేయాలని సూచిస్తూ పోలింగ్ బూత్ ల వారిగా ఓటర్ జాబితాలను నాయకులకు అందజేశారు.

# ఆపైమ్స్ యాప్ ద్వారానే యూరియా,డిఏపి పంపిణి

- జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్





**బుక్కరాయసముద్రం,జూన్09.అక్షర టైమ్స్:** ఆపైమ్స్ యాప్ ద్వారానే యూరియా,డిఏపి పంపిణి. జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ బుక్కరాయ సముద్రం మండలంలోని ఎరువుల డీలర్ దుకాణాలు తనిఖీ చేసి, ఆపైమ్స్ అప్లికేషన్ పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా రైతులు మరియు డీలర్‌తో మాట్లాడి యాప్ పనితీరును అడిగి తెలుసు కున్నారు. ఆపైమ్స్ అప్లికేషన్ నిర్వహణను పరిశీలించి, ఎరువుల పంపిణీ మరియు రైతులకు సేవలు అందించడంలో ఇది సమర్థవంతంగా, సజావుగా పనిచేస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల నుండి కూడా అప్లికేషన్ పనితీరుపై సానుకూల స్పందన లభించింది. ఈ సందర్భం గా జాయింట్ కలెక్టర్ బుక్కరాయసముద్రం నందు శ్రీ లక్ష్మి నరసింహ ఫర్టిలైజర్స్ నందు జె.బాబయ్య రైతు కు అరటి పంటకు గాను 7 బస్తాల యూరియా మరియు నారాయణస్వామి వరి పంటకు గాను 3 బస్తాలు ఆపైమ్స్ మరియు డిబిటి ద్వారా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా జె డి ఏ సాలు రెడ్డి, ఏడిఏ వెంకటకుమార్, తహసీల్దార్ శ్రీ శ్రీధర్ మూర్తి,వ్యవసాయాధికారి శ్యాం సుందర్ రెడ్డి, ఏ ఇ ఒ నగేష్,రైతు సేవ కేంద్ర ఇంచార్జి లు తిరుమలేష్, మధుసూదన్,పాల్గొన్నారు.

# వెన్నుపోటు పార్టీలపై సమర భేరి

- టీడీపీ, బీజేపీ, జనసేన.. వెన్నుపోటు పార్టీలు
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- పంచాయతీలకు కేంద్రాలుగా పోలీస్‌స్టేషన్లు
- అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మన బలం ఏంటో తెలియజేద్దాం
- వైఎస్ఆర్‌సీపీ శ్రేణులకు అనంత వెంకటరామిరెడ్డి దిశానిర్దేశం
- ఈనెల 12న అనంతపురంలో ర్యాలీ, మానవహారం
- 'రెండేళ్ల వెన్నుపోటు' పాలనపై అనంతపురంలో నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం
- కూటమి వైఫల్యాలను వివరించిన శైలజానాథ్, తిప్పేస్వామి




**అనంతపురం,జూన్09.అక్షర టైమ్స్:** కూటమిలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు వెన్నుపోటు పార్టీలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మూడు పార్టీలు కలిసికట్టుగా ప్రజలతో ఓట్లు వేయించుకుని చివరకు వాళ్లకే వెన్నుపోటు పొడిచాయని మండిపడ్డారు. 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేయని హామీలు, ప్రజా సమస్యలపై మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షులు అనంత ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు రెండేళ్ల పాలనపై అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందించారని తెలిపారు. 25కి పైగా సంక్షేమ పథకాలతో నేరుగా డీబీటీ ద్వారా రూ.2.73 లక్షల కోట్లు అందించినట్లు చెప్పారు. నాన్ డీబీటీతో కలిపి ఏకంగా రూ.4.58 లక్షల కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగించడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రచారం చేశారన్నారు. రెండేళ్ల పాలనలో జగన్ అందించిన సంక్షేమ పథకాలను ఎత్తేయడంతో పాటు సూపర్ సిక్స్ హామీల అమలులోనూ వైఫల్యం చెందారని అన్నారు. వైఎస్ జగన్ హయాంలో రూ.4 లక్షల కోట్లు అప్పు చేస్తే రూ. 10 లక్షల కోట్లంటూ దుష్ప్రచారం చేశారని, కానీ నేడు రెండేళ్లలోనే 3.49 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. ఈ డబ్బులన్నీ ఎక్కడికి వెళుతున్నాయని ప్రశ్నించారు. యువత, విద్యార్థి, మహిళలు, రైతాంగం, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందిస్తే బటన్ నొక్కడం పెద్ద పనా అని అవహేళన చేశారని.. కానీ ఈ రోజు చంద్రబాబు బటన్ నొక్కి పథకాలు అందించలేకపోతున్నారని దుయ్యబట్టారు. తండ్రీకొడుకులు చంద్రబాబు, నారా లోకేష్‌లు తొలి సంతకం చేసిన డీఎస్సీ నియామకాలను అవినీతిమయంగా మార్చేశారని ధ్వజమెత్తారు. సంక్షేమాన్ని విస్మరించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కూటమి పాలనలో పోలీస్‌స్టేషన్లు పంచాయతీలకు నిలయాలుగా మారిపోయాయని ఆరోపించారు. శాంతిభద్రతలు క్షీణించిపోయాయని, అధికార పార్టీ నేతలకు పోలీస్‌స్టేషన్లు అడ్డాలుగా మారాయన్నారు. హంద్రీనీవా ద్వారా 240 రోజుల్లో 51 టీఎంసీలు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఇదే సమయంలో రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసి రాయలసీమకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీశైలం నుంచి 800 అడుగుల్లోనే తెలంగాణ నీటిని తోడేస్తున్నా ప్రశ్నించలేని పరిస్థితి ఉందన్నారు. హంద్రీనీవా విస్తరణతో పాటు రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే తక్కువ సమయంలో ఎక్కువ నీళ్లు తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. సీమ హక్కులను తన రాజకీయ ప్రయోజనాల కోసం రేవంత్‌రెడ్డికి చంద్రబాబు తాకట్టుపెట్టారని ధ్వజమెత్తారు. సొంత మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. ఓట్లేసిన ప్రజలను సైతం రెండేళ్లుగా వెన్నుపోటు పొడుస్తున్నారని విమర్శించారు. అనంతపురం నియోజకవర్గంలో వైసీపీ హయాంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరిగాయని, కానీ నేడు కేంద్రం నిధులను కూడా సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయం అంటేనే దండగ అని ఆలోచించే చంద్రబాబు.. రెండేళ్లుగా రైతాంగాన్ని దారుణంగా మోసం చేస్తున్నారన్నారు. విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించలేని పరిస్థితి ఉందన్నారు. ఉచిత పంటల బీమాను తొలగించారని, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి ఆలోచించే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై కలిసికట్టుగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ, మానవహారం నిర్వహించనున్నామని, ప్రతి ఒక్కరూ హాజరై కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో మనబలం ఏంటో నిరూపిద్దామని అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించే కుట్రలు జరుగుతాయని, ప్రతి ఓటును కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన, చంద్రబాబు రెండేళ్ల పాలనకు మధ్య తేడాను మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజానాథ్ వివరించారు. పార్టీలో అందరూ కలిసికట్టుగా ఉండి పోరాటాలు చేయాలని సూచించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. అలాంటి నాయకత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండి మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు తిప్పేస్వామి మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలన సంక్షేమానికి చిరునామాగా నిలిస్తే కూటమి రెండేళ్ల పాలన వెన్నుపోటుకు చిరునామాగా మారిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఒక్కరూ ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రెండేళ్లుగా అనంతపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి చేసిన పోరాటాలను గుర్తు చేసేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

# పెనకచెర్ల రిజర్వాయర్ సందర్శించిన జేసీ ప్రభాకర్ రెడ్డి





**తాడిపత్రి,జూన్09.అక్షర టైమ్స్:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం హెచ్ఎల్ సి అధికారులు, రైతులతో కలిసి పెనకచెర్ల రిజర్వాయర్‌ను సందర్శించారు. నీటి నిల్వలు, పంపిణీ విధానం, సాగునీటి పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన, రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళికలు అమలు చేయాలని పేర్కొన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను కోరారు. రిజర్వాయర్ నిర్వహణలో పారదర్శకతతో పాటు కాలువల మరమ్మతులు చేపట్టాలన్నారు.నీటి సరఫరా వ్యవస్థ బలోపేతంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలన్నారు. రైతులు, అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తే సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్ సి అధికారులు, రైతు ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఓరువాయి రెవిన్యూ గ్రామం లో రీ సర్వే పరిశీలించిన తహసీల్దార్

**నల్లచెరువు జూన్ 09 అక్షర టైమ్స్:-** నల్లచెరువు మండలం ఓరువాయి రెవిన్యూ గ్రామం లో రీ సర్వే పరిశీలించిన తహసీల్దార్ రవి నాయక్ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు సర్వేయరు తమ భూమి లోకి వచ్చే ముందు గ్రామ రెవిన్యూ అధికారి వ-ఎ౦ఎ చేసి తెలియజేస్తారని రైతులు తమ పొలాల వద్ద ఉండాల్సిందిగా తెలియజేశారు వారి పొలం హద్దులు చూపించి రీ సర్వే కి సహకరించాలని రైతులను కోరారు.

# వేరుశనగ పంపిణీ రిజిస్ట్రేషన్ వేగవంతం కావాలి



**తాడిమర్రి,జూన్09.అక్షర టైమ్స్:** మండలంలోని సేవ కేంద్రాల అధికారులతో మంగళవారం సమావేశం చేసి త్వరితగతిన వేరుశనగ పంపిణీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఆదేశించారు. రైతులకు విస్తృత రూపంలో సమాచార అందించి గ్రామాల్లో రాంగ్ టర్మ్ ద్వారా సచివాలయం ద్వారా స్థానిక దేవాలయంలో ఉన్న మైక్ సెట్ ల ద్వారా వేరుశనగ పంపిణీ గురించి సమాచారం తెలియజేసి వేరుశనగ విత్తనము 40% రాయితీ మీద పొందడానికి పొందడానికి ఇప్పుడే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియ చేయాలన్నారు,ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసినట్లయితే మనకు వేరుశనగ కాయలు మండలానికి రావడం ప్రారంభం అవుతుందనన్నరు . రైతు సోదరులు వస్తున్నటువంటి వేరుశనగ విత్తనాన్ని విత్తన శుద్ధి చేసి వేసుకోవాలని తెలియజేస్తున్నాము ముఖ్యంగా వేరుశనగలు ముప్వకుళ్ళు వేరు కుళ్ళు తెగుళ్లు వస్తున్నాయి కావున క్లోరో పైరి పాస్ మరియు21%.20 ఏం ఎల్ ఇ మిడా క్లోప్రిడ్ 2 ఏం ఎల్ కేజీ విత్తనానికి వాడాలి అదేవిధంగా మ్యాన్కోజెబ్ నాలుగు నుంచి ఐదు గ్రాములు కిలో విత్తనానికి వాడి విత్తన శుద్ధి చేసుకుని విత్తుకున్నట్లయితే పంట వేసిన తర్వాత 45 రోజులు వరకు ఎటువంటి చీడపీడలు ఆశించకుండా ఉంటాయి అని తెలియజేయడమైనది. అదేవిధంగా ఏపీ ఐఎంఎస్, ఏపీఎస్ఆర్ఎస్, కౌలు పత్రాలు, మట్టి నమూనాల సేకరణ మొదలుగు కార్యక్రమాలు వేగవంతం చేయాలని తెలియజేయడమైనది, మండలంలో రైతు సోదరులు సిబ్బందితో సహకరించి అన్యోన్యంగా సోదర భావంతో మీకు కావాల్సినటువంటి సమాచారాన్ని మా సిబ్బంది నుండి పొందాలని తెలియజేశారు.

# గర్భిణీలకు బాలింతలకు భోజన సౌకర్యం ఏర్పాటుచేసిన అరుణ జ్యోతి



**ఆమడగురు,జూన్09.అక్షర టైమ్స్:** మండలంలోని గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి మంగళవారం గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 9వ తేదీ బాలింతలు గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలు కోసం ఆసుపత్రికి వచ్చి సరైన వసతులు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వారిని దృష్టిలో పెట్టుకొని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు భోజనంతోపాటు పౌష్టికాహారమైన కోడిగుడ్డు, అరటిపండు, పాలు , బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ్ జ్యోతి మాట్లాడుతూ ప్రతినెల తొమ్మిదో తేదీన బాలింతలు గర్భిణీ స్త్రీలు కు ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గత రెండు నెలలుగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు మాట్లాడుతూ మాకు మంచి రుచికరమైన భోజనం , పౌష్టికాహారం అందించిన శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వకురాలు అరుణ జ్యోతి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చందన్ కుమార్, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు ,బాలింతలు , తదితరులు పాల్గొన్నారు

# హాకీ క్రీడలకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు ఆహ్వానం

- ఏపీ హాకీ ఉపాధ్యక్షులు బి సూర్యప్రకాష్



**ధర్మవరం,జూన్09. అక్షర టైమ్స్:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 75 సంవత్సరాలు వజ్రోత్సవ వేడుక సందర్భంగా, హాకి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ ఛాంపియన్ షిప్ -2026 పోటీలు జరగనున్నాయి అని, ఇందుకుగాను ఏపీ హాకీ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, జిల్లా హాకీ ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, సత్యసాయి జిల్లా ట్రెజరర్ అంజన్న, జిల్లాక్రీడల అభివృద్ధి అధికారి కిషోర్, హాకీ కోచ్ హుస్సేన్ తదితరులు ఆహ్వాన పత్రికలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు, జాయింట్ కలెక్టర్ భరద్వాజకు ఆహ్వానాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం ధర్మవరం నందు ఈ హాకీ క్రీడలు జూన్ 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు మాట్లాడుతూ ఇటువంటి హాకీ క్రీడలు ధర్మవరం పట్టణంలో నిర్వహించడం ఎంతో శుభదాయకం, సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇప్పటికే హాకీ క్రీడలు ధర్మవరం ఎంతో మంచి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తప్పక హాకీ క్రీడలకు ముఖ్య అతిథులుగా పాల్గొంటామని వారు స్పష్టం చేశారు.

# నూతన ఎమ్మార్వో ను కలిసిన 14వ వార్డు ఇన్చార్జ్ టౌన్ అధ్యక్షుడు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కిరోసిన్ పోతలయ్య

- ఎమ్మార్వో దేవరాజుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు



**ధర్మవరం,జూన్09.అక్షర టైమ్స్:** ధర్మవరం ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దేవరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు 14వ వార్డు ఇంచార్జ్ కిరోసిన్ పోతలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పామిడిలో కేంద్ర ప్రభుత్వ పాలనపై గర్జించిన వామపక్షాలు

## స్తంభించిన బీసీసీ రోడ్డు దద్దరిల్లిన నిరసనధ్వనులు






**పామిడి,జూన్09.అక్షర టైమ్స్:** రాష్ట్ర వామపక్షాల పిలుపుమేరకు, మండల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం నుంచి బీసీసీ రోడ్డు గుండా సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ ప్రజా సంఘాల నేతృత్వంలో ఉక్కుముడిగా వారి వారి పార్టీల నాయకులు కార్యకర్తలు మంగళవారం భారీగా రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్లో బిసిసి రోడ్డుపై బైఠాయించారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలకు వ్యతిరేకంగా గర్జించారు.ఈ నిరసన చేపట్టారు. సిపిఐ మండల మండల సీనియర్ నాయకుడు కే రహీం, సిపిఎం నియోజవర్గం ఇంచార్జ్ శ్రీనివాసులు, సిపిఐ ఎమ్మెల్ డెమోక్రసీ జిల్లా నాయకుడు గజ్జల దస్తగిరి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా?ప్రజావ్యతిరేక పాలన కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం అమెరికా ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల యుద్ధం బూచిగా అంతర్జాతీయ మార్కెట్ చూపిస్తూ ఇంధన ధరలను విచ్చలవిడిగా పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతున్నాయని,2014లో ఎన్నికల సందర్భంగా ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేసిన మోడీ ప్రభుత్వం.నేడు లీటర్ పెట్రోల్ ధరను రూ. 65 నుండి రూ. 117కు, డీజిల్ ధరను రూ. 56 నుండి రూ. 107కు, వంటగ్యాస్ ధరను రూ. 450 నుండి దాదాపు 1000కు పెంచిన దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు.జూన్ 1 నుండి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ రాస్తారోకోల ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి తక్షణమే పెట్రోల్ డీజిల్ కరెంట్ బిల్లులు నిత్యవసర వస్తువులు సరుకులు పెంచిన ధరలను తగ్గించాలని వామపక్షాలు డిమాండ్ చేసాయి. ఈప్రజాపోరాటాన్ని జయప్రదం చేసిన రైతులు, కౌలు రైతులు, ప్రజా సంఘాలు, బడుగు బలహీన వర్గాలు, ప్రజా సంఘాలు, సిఐటియు, హమాలి,వ్యవసాయకూలీలు, పాల్గొన్న తదితర ప్రజలకు వామపక్ష పార్టీల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గుంతకల్లు శ్రీనివాసులు,కె.రహీం, పి.అనిమిరెడ్డి, గజ్జలదస్తగిరి, వెంకటేష్,ఎం.మల్లేష్, నాగరాజు ముత్యాలు, కోదండరామిరెడ్డి, చౌడప్ప,రాముడు,చంద్రమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి,శివ, టైలర్ రాజు,వెంకటయ్య, ఇమాంలు, సారంబి తదితరులు పాల్గొన్నారు.

# ఎరిగిన ధరలను తగ్గించమంటే ప్రజలకు పొదుపు పాటించండి అని చెప్పడం దుర్మార్గమైనది : సిపిఎం సిపిఐ పార్టీలు ఎద్దేవా



**రాయదుర్గం,జూన్09.అక్షర టైమ్స్:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ ధరలను మరియు గ్యాస్ ధరలను తగ్గిస్తూ ప్రజలపై వేసిన మోయలేని భారాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యు డు బి. మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు ఎం. నాగర్జున , ఎన్. నాగరాజు లు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా రాయదుర్గం పట్టణం వినాయక కూడలిలో సిపిఎం సిపిఐ పార్టీలు గంటపాటు రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తక్షణమే పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ గ్యాస్ మరియు ఎరువుల ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రజలకు ఉపాధి లేక తమ కుటుంబాలను పోషించుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉన్న ప్రజలపై మోడీ ప్రభుత్వం ఏ మాత్రం జాలి దయ లేకుండా కేవలం ఈ దేశంలో ఉన్నటువంటి కార్పొరేట్లకు ఊడిగం చేయడమే ఆయన పనిగా పెట్టుకోవడం దుర్మార్గమైనదని పైగా పెంచిన ధరలను తగ్గించమంటే ప్రజలకు పొదుపుపేరుతో మాయ మాటలు చెప్పి ప్రజలను పక్కదారి పట్టించే విధంగా కేంద్ర ప్రభుత్వం చేయడం సిగ్గుచేటని అందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సహకరించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని మండిపడ్డారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇలాంటి సమయంలో ప్రజలను ఆదుకోవాల్సింది పోయి, వారిపై మరింత మోయలేనంత భారాలను మోపడం కేంద్ర ప్రభుత్వానికి సరైనది కాదని హెచ్చరించారు. దేశంలో మోడీకి ఊడిగం చేసే కార్పొరేట్లు ఓట్లు వేస్తే మోదీ ప్రధాని అవలేదని దేశ ప్రజలు ఓట్లు వేస్తేనే మోడీ ప్రధాని సీటులో కూర్చోవడం జరిగిందని అలాంటి ప్రజలకు మేలు చేయాల్సినటువంటి ప్రధాని మోడీ అందుకు విరుద్ధంగా కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా పేదలను కొట్టి పెద్ద జేబులు నింపడం సరైన పద్ధతి కాదని ఆగ్రహ వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం తక్షణమే పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ గ్యాస్ మరియు ఎరువుల ధరలను ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగానూ రానున్న రోజుల్లో ఈ ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రజల మేలు కోసం వామపక్ష పార్టీలు చేసే ఆందోళన కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా ప్రజలు మేధావులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మధు, తిమ్మరాజు ,రమేష్ ,శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుకోము - బెల్టు షాప్ లో మద్యం అమ్మకాల అధిక ధరలను అడ్డుకుంటాం

- మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య
- ప్రతి మద్యం బాటిల్‌పై అదనంగా రూ. 30 నుండి రూ. 60 వరకు అక్రమ వసూళ్లు
- అదనపు వసూళ్ల గుట్టును మీడియా ముఖంగా సాక్ష్యాలతో సహా బట్టబయలు చేసిన మాజీ ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య





**కళ్యాణదుర్గం,జూన్09.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల అధికారం ఉన్న ఈప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ఎండ గడుతూ విమర్శలు చేశారు,ఈ కార్యక్రమం లో కళ్యాణదుర్గం సమన్వయకర్త మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కార్య కలపాలా గురించి కళ్యాణదుర్గం లో జరుగుతున్న అభివృద్ధి ఏమి జరుగుతుంది అని శాసన సభ్యులు ఆమిలినేని ఎక్కడ అభివృద్ధి చేశారు ఏమి చేస్తున్నాడు, అయన కేవలం బెల్ట్ షాపుల ద్వారా సంపాదన అని ఈ అక్రమ సంపాదనంతా నేరుగా ఎమ్మెల్యే సురేంద్రబాబు జేబుల్లోకే వెళ్తోందని రంగయ్య తీవ్ర ఆరోపణ పేదల రక్తాన్ని పిండి వసూలు చేసిన పాపపు సొమ్ముతో గుళ్లకు, గోపురాలకు, విగ్రహాలకు విరాళాలు ఇస్తూ.. "సొంత నిధులు" అంటూ ఎమ్మెల్యే ప్రచారం చేసుకోవడంపై ధ్వజం బెల్ట్ షాపుల ముసుగులో జరుగుతున్న ఈ భారీ దోపిడీని ప్రజలందరూ గమనించాలని, ఎమ్మెల్యే అసలు రంగును గుర్తించాలని తలారి రంగయ్య పిలుపునిచ్చారు, పల్లెటూరులలో మద్యం ఏరులై పారుతున్నదని బెల్టు షాపులలో అన్నీ రకాల మద్యాన్ని గడప గడపకు చేరే స్థాయికి చేరాయి, ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులో దొరుకుతుంది, త్రాగడానికి నీటి కొరత ఉందేమో కానీ మద్యానికి కొదువ లేదని విమర్శలు చేసారు నియోజకవర్గం అంత సుమారు 130.కి పైగా షాపులు ఉన్నాయి పల్లెటూరులలో పాలు ఎలా అమ్ముతున్నారో ఆలా మద్యం అమ్మకాలు జరుగుతుంది అని దీని వల్ల అలిమినేనికి యేటా 180.కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి,మరియు ఈ రెండేళ్లలో వైయస్సార్ పార్టీ తరఫున ప్రజల కోసం నిలబడి ప్రతి విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నాము ఈ రెండేళ్లలో మేము చేసిన పోరాటాలను చిత్ర పటాల ద్వారా మీడియా ద్వారా ప్రజలకు తెలియ చేస్తున్నాము అదే కాక ఆర్డీటి సంస్థ నిలబడాలంటే మేము చేసిన పాదయాత్ర అనే పోరాటం ద్వారా వచ్చింది అని జిల్లా అంతా తెలుసు కానీ ఆర్ డి టీ ద్వారా ఎవరికి ఏ క్రెడిట్ వచ్చింది మాకు తెలియదు గానీ మేమైతే ప్రజల పక్షాన పోరాడుతున్నము ఇంకా పోరాడుతుఉంటాము అని ప్రజల పక్షముగా పోరాడే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం వై ఆర్ సి పి పార్టీ అని మాత్రం ఈ సందర్భంగా గుర్తు చేశారు,ఈకార్యక్రమంలో అన్ని మండలాల మండల కన్వీనర్లు ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు మున్సిపాలిటీ అధ్యక్షులు నియోజకవర్గపు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రాప్ లోన్ రెన్యువల్‌లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

- సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు
- మలకవేముల క్రాస్ కెనరా బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఐ నాయకులు



**ముదిగుబ్బ,జూన్09.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలంలోని మలకవేముల క్రాస్ కెనరా బ్యాంక్ పరిధిలో పంట రుణాల రెన్యువల్ ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ పార్టీ నాయకులు మంగళవారం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, పలువురు రైతులు బ్యాంక్ మేనేజర్‌ను కలిసి పంట రుణాల రెన్యువల్ విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈసారి ఫ్రీ హోల్డ్, రీ సర్వే, డీకేటీ తదితర భూముల రుణాల రెన్యువల్ విషయంలో కఠిన నిబంధనలను అమలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రెవెన్యూ అధికారులు అధికారికంగా సంతకాలు చేసి వన్-బి పత్రాలు జారీ చేస్తున్నప్పటికీ, బ్యాంకు వెబ్‌ల్యాండ్‌లో వివరాలు కనిపించడం లేదనే కారణంతో రుణాల రెన్యువల్‌ను నిరాకరించడం అన్యాయమని పేర్కొన్నారు.అదేవిధంగా, రైతుల వద్ద ఎన్ని ఎకరాల భూమి ఉన్నప్పటికీ కేవలం రూ.2 లక్షల వరకు మాత్రమే రుణం ఇస్తామని చెప్పడం, గతంలో తీసుకున్న అధిక రుణాలను ముందుగా చెల్లిస్తేనే రెన్యువల్ చేస్తామని షరతులు విధించడం రైతులకు భారంగా మారిందన్నారు. క్రాప్ లోన్ రెన్యువల్ కోసం ఇతర బ్యాంకుల్లో ఉన్న బంగారు రుణాలను విడిపించి కెనరా బ్యాంక్‌లోనే తీసుకోవాలని ఒత్తిడి చేయడం కూడా సమంజసం కాదని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, రుణాల రెన్యువల్‌కు అవసరమైన బాండ్లను రైతులు బయట అధిక ధరలకు కొనుగోలు చేయకుండా బ్యాంకు వారే ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.చిన్నచిన్న కారణాలతో రైతులను పలుమార్లు బ్యాంకు చుట్టూ తిప్పకుండా, సకాలంలో పంట రుణాల రెన్యువల్ పూర్తి చేయాలని కోరారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు తగినంత రుణ పరిమితిని మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఫ్రీ హోల్డ్, రీ సర్వే తదితర భూముల రుణాల మంజూరు అంశాన్ని అవసరమైతే పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకత్వం ద్వారా కెనరా బ్యాంక్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చల్లా శ్రీనివాసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.



# మొహరం అగ్ని గుండానికి పచ్చ ని చెట్టు నరక వద్దు

**తాడిమర్రి,జూన్09.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలం లో మొహరం ఉత్సవాలు జరుపు పెద్దలందరికీ మరియు ఉత్సవాలలో పాల్గొను భక్తులందరికీ ముఖ్య విన్నపం ఉత్సవాలలో భాగంగా అగ్నిగుండమునకు పచ్చనిచెట్లను నరికి అగ్నిగుండంనందు కాల్చుట సాంప్రదాయమును తగ్గించు వలెనని శ్రీ జిల్లా కలెక్టర్ మరియు శ్రీ జిల్లా అటవీ శాఖ అధికారి కోరారు,పర్యావరణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా పచ్చి చెట్లను నరకకుండా పచ్చదనానికి హాని జరగకుండా మొహరం ఉత్సవాలు జరుపుకోవాలని న్నరు,మరియు వారి యొక్క మనోభావాలను సాంప్రదాయాలను దెబ్బతినకుండా ఎండు కట్టలతోను మరియు కంపకట్టలతోనూ మాత్రమే అగ్నిగుండమును వెలిగించుకోవాలన్నరు, ఉత్సవాలు జరుపుకొని పెద్దలకు మరియు భక్తాదులకు అటవీశాఖ తరపున తెలియజేయడమైనది,ఇందులో భాగంగా పోలీస్ శాఖ వారిని మరియు ఇతర శాఖ వారిని అందరిని కూడా సహాయ సహకారాలు కోరుతూ వారు కూడా ప్రతి మొహరం ఉత్సవాలు జరుగు గ్రామం నందు తమవంతు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుకుంటున్నాము, పాల్గొన్న అటవీ సిబ్బంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వెంకటరమణ,అక్కులప్ప, గిరీష్ తాడిమర్రి బస్టాండ్ లో ప్రజలకు తెలిపారు,

# మొహరం పండుగ సందర్భంగా సూచనలు పాటించాలి

- మొహరం సందర్భంగా చెట్లు నరకకుండా చూడాలి
- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**ధర్మవరం,జూన్09.అక్షర టైమ్స్:** మొహరం పండుగ ప్రజలు పలు సూచనలు పాటించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో సూచించారు.మొహరం పండుగ సందర్భంగా చెట్లు నరకకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేశారు.మొక్కలను, చెట్లును, వృక్షములను కాపాడుకోవడం మన బాధ్యత. చెట్ల వల్ల మనం పీల్చే ప్రాణవాయువు ఆక్సిజన్ అందిస్తాయి.వీటిని కాపాడటం అంటే మన ఉనికి మనం కాపాడుకావడమే. చెట్లు గాలిలోని కార్బండయోక్సైడ్ మరియు విషవాయువులను పీల్చుకొని గాలిని శుద్ధి చేస్తాయి. చెట్లు సమృద్ధిగా ఉన్న చోట వర్షాలు సకాలంలో పడతాయి.ఇవి మేఘాలను ఆకర్షించి భూమిని చల్ల బరుస్తాయి.భూతాపం పెరగకుండా చెట్లు అడ్డుకుంటాయి.ఇవి భూమిపై ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతాయి.ఫలాలు మరియు ఆహారం, పండ్లు, పూలు, గింజలు, కాయగూరలు వంటి ఆహారాన్ని చెట్లు ప్రసాదిస్తాయి.చెట్లు పక్షులకు, జంతువులకు, కీటకాలకు అవసాలుగా, నివాసాలుగా పనిచేస్తాయి.చెట్లు లేకపోతే ఎన్నో జీవరాసులు అంతరించి పోతాయి.ఇది చివరకు పర్యావరణ చక్రం దెబ్బ తినడానికి దారితీస్తుందని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మన్నని ఆపదల నుండి కాపాడుతుంది.మన సంప్రాదయ వేప, రావి, జువ్వి, మర్రి, జమ్మి, వృక్షలను నరకడం వల్ల రాబోయే 20-30 సంవత్సరములు పర్యావరణ దుష్ప్రభావాలను ఎదుర్కోవలసి వస్తుంది.గ్రామాల పొలిమేరలలో పెరిగిన సర్కార్ జాలి (కంపచెట్లు) మొద్దులను (వేరు మండలం) తీసి అగ్ని గుండములో వేయాలి.మొహరం పండుగ సందర్భంగా చెట్లు నరకకుండా చూడాలి.ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా మొహరం జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి.జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అటవీ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.చెట్లు నరకకుండా అవగాహన కల్పించాలి.

# నాణ్యతగా రీసర్వే చేపట్టాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





**బుక్కరాయసముద్రం,జూన్09.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండలంలోని సిద్ధరాంపురంలో రీసర్వే కింద డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ డేటా ఎంట్రీని, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ నాణ్యతగా రీసర్వే చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుక్కరాయసముద్రం మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో రీసర్వే కింద డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ (డిఎల్ఆర్) డేటా ఎంట్రీని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పులు లేకుండా నాణ్యతగా రీసర్వే కింద డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ డేటా ఎంట్రీని చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఆర్ఐ గోపి, తదితరులు పాల్గొన్నారు అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్స్ షాపును జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణంలో ఏపీఏఐఎంఎస్ అప్లికేషన్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలన చేశారు. యాప్ సరిగా పనిచేస్తుందా లేదా అని ఆరా తీసి యూరియా, డిఏపి ఎరువుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు.

# త్రుటిలో తప్పిన విద్యుత్తు ప్రమాదం



**రాయదుర్గం,జూన్09.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణంలో బిటిపి రోడ్డు నందు ఏవిఆర్ స్కూల్ దగ్గర కరెంటు పోలుకు డిష్ వైరు తగిలించడం జరిగినది డిష్ వైరు చాలా రోజులుగా క్రింద వేలాడుతూ ఉన్న డిష్ కు సంబంధించిన వ్యక్తులు నా వైర్లను సరి చేయక అలాగే వేలాడుతూ ఉన్నాయి ఆ వైర్లలో వర్షం కారణంగా విద్యుత్తు సరఫరా జరిగి ఆరు సంవత్సరాల బాలుడు కిందపడి కొట్టుమిట్టలాడుతూ ఉన్న సంఘటన చూసి పక్కనే ఉన్న కొంతమంది కట్టితో కొట్టి ఆ పిల్లవాణ్ణి ప్రాణాపాయం నుండి రక్షించారు. దీనికి సంబంధించిన వారు వెంటనే కరెంటు పోలుకున్న డిష్ వైర్లని తొలగించాలని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులు తమ భూమికి అడ్డంగా కాంపౌండ్ వాల్ కడుతున్నారంటూ ధర్నా







**బుక్కరాయసముద్రం,జూన్09.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండలశీ జంతువులు గ్రామం వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు అనా లోచిత ఆలోచనతో రైతుల భూములలోకి పోయేందుకు ప్రయత్నం చేశారు .వారి భూములకు అడ్డంగా కాంపౌండ్ వాల్ కట్టేందుకు పూనుకున్నారు. దీంతో రైతులు ఆగ్రహించి సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ గేట్ బంద్ చేసి నిరసన తెలిపారు.అధికారులు తమ భూమికి అడ్డంగా కాంపౌండ్ వాల్ కడుతున్నారంటూ సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ గేట్ ద్వారాన్ని బంద్ చేసి నిరసన తెలిపిన రైతులు. తమ భూమికి అడ్డంగా కాంపౌండ్ వాల్ కడితే మేము ఎలాగా భూమిలోకి వెళ్లాలంటూ అధికారులను ప్రశ్నించారు. కాంపౌండ్ వాల్ కట్టడం వలన తమ భూమిలోకి దారి లేకుండా ఇబ్బంది పడతామంటూ రైతులు తెలిపారు. కాంపౌండ్ వాల్ కట్టే విధానాన్ని యూనివర్సిటీ అధికారులు విరమించుకోవాలన్నారు. తహసిల్దార్ శ్రీధర్ మూర్తి స్పందిస్తూ కాంపౌండ్ వాల్ కడితే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలుసుకున్నారు ఈ విషయాన్ని యూనివర్సిటీ అధికారులకు తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేయకూడదని యూనివర్సిటీ అధికారులకు తెలిపినట్లు జరిగింది.

# బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ జోనల్ సమావేశాలు



**రాయదుర్గం,జూన్09.అక్షర టైమ్స్:** బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం రాయదుర్గం మండలం నందు చిందనూరు నాగరాజు రాయదుర్గం నియోజకవర్గ నాయకులతో 11వ తేదీ అనంతపురంలో గంగపుత్ర ఫంక్షన్ హాల్ నందు జరగబోవు జోనల్ సమావేశాలకు సన్నాహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షు డు బందల గౌతం కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాయలసీమ జిల్లా కమిటీలు అదేవిధంగా రాయలసీమ నియోజకవర్గాల నాయకులు అందరూ హాజరవు తున్నారు. కావున ఈ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అంశాలుగా పార్టీ నిర్మాణం పైన, స్థానిక ఎన్నికల పైన, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, పలు అంశాలపై ముఖ్యంగాచర్చ జరిగే అవకాశం ఉందని తెలిపారు. కావున రాయదుర్గం నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు నేత్రపల్లి పక్రుద్దీన్ బానేపల్లి తిప్పేస్వామి, తమ్మేపల్లి రాజు పల్లె పల్లి గంగాధర గోపులాపురం తిప్పేస్వామి గొల్ల నాగరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులు

- ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్



**ధర్మవరం,జూన్09.అక్షర టైమ్స్:** పట్టణంలోని సుందరయ్య నగర్ లో శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జూన్ 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలైన ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ ,రామగిరి, కనగానపల్లి మండలాలలో ఒకటవ, రెండవ తరగతి బోధించు 354 మంది ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఇటీవలే జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప కూడా తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. చివరి రోజున ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య ముఖ్య అతిథిగా హాజరై, ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగముందని, వీటిని ఉపాధ్యాయులు తమ తమ తరగతులలో అమలుపరిచినప్పుడే, తగిన ఫలితం ఉంటుందని తెలిపారు. విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దాల్సిన వారు ఉపాధ్యాయులని తెలిపారు. అన్నిటికన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, ఈ వృత్తికి తిరుగు లేదని వారు తెలిపారు. తదుపరి 21 మంది డిఆర్పి లకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతితో పాటు ఘనంగా సన్మానించారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ను ఎంఈవోలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంఈఓ, డివిజన్ పరిధిలోని 354 మంది ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసరాలు అందజేత



**అనంతపురం,జూన్09.అక్షర టైమ్స్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు శ్రీనివాసులు, వారి తండ్రి ప్రభు ప్రసాద్ విశ్రాంత అటవీ శాఖ అధికారి వారి పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా 38 రకాల నిత్యవసరాలు అందులో ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. తపోవనం ప్రాంతానికి చెందిన శివయ్య, లక్ష్మీదేవి దంపతులు. శివయ్య ప్రైవేటు బస్సు క్లీనర్ గా పనిచేసేవాడు. ఇటీవల జరిగిన ప్రమాదంలో శివయ్య ఒక చెయ్యిని కోల్పోయాడు. దీంతో ఏ పని చేయలేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారి కుటుంబ పరిస్థితులను పరిశీలించి సహాయం అందించామన్నారు. అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. ఉపాధి కోల్పోయిన శివయ్యకు తాను చేసే పనికి తగ్గట్టు ఏదో ఒక ప్రాంతంలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 20న యోగా ప్రారంభం విద్యార్థులచే ర్యాలీ





**పామిడి,జూన్09.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని టి సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే 21 నుంచి జూన్ 11 వరకు యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న సంధ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా జూన్ 9 నుంచి 13 వరకు పోలీస్ శాఖ వారికి సాయంత్రం 4 నుంచి5 వరకు శిక్షణ ఇవ్వబడును. అలాగే జూన్ 14,15న ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు వారి సిబ్బందికి మధ్యాహ్నం 12 నుంచి 1 వరకు ఒంటిగంట, అలాగే జూన్ 16 ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉదయం 10 నుంచి 11 వరకు, జూన్ 17,18 న పంచాయతీ కార్యాలయం అధికారులకు, కార్మికులకు, ఉదయం 9 నుంచి 10 వరకు, జూన్ 19,20 డ్వాక్రామహిళలకు ఉదయం 10 నుంచి 11 వరకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించబడును అని యోగా శిక్షణ తరగతుల నిర్వాహకురాలు సంధ్యా తెలిపారు.


## ధర్మవరం బ్యాంక్ అఫ్ ఇండియా శాఖ బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో

అనాధ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**ధర్మవరం,జూన్09.అక్షర టైమ్స్:** ధర్మవరం బ్యాంక్ అఫ్ ఇండియా ధర్మవరం బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో సేవా కార్యక్రమం చేపట్టారు. ప్రధాని జన్ దన్ యోజన పథకం ప్రయోజనాలు గురించి వివరించే పోస్టర్ ప్రదర్శించారు అనంతరం ధర్మవరం శాఖ మేనేజర్ డి. అశోక్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరం ఖాతాదారుల సేవలో ధర్మవరం బ్యాంక్ అఫ్ ఇండియా ప్రతి నిత్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. గొట్లూరు అనాధ ఆశ్రమం లో సేవా కార్యక్రమం కింద బియ్యం వంట సరుకులు బ్రెడ్ పండ్లు టవల్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ ఏ. దేవి, ఆర్. హరి నాయక్, అరవింద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో మండల సర్వసభ్య సమావేశం



**పామిడి,జూన్09.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం మండలాధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతవారం పాల్యం తాండ ఎంపీటీసీ లక్ష్మీదేవి గుండెపోటుతో మృతి చెందినందున ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తదుపరి అధికారులు, ఎంపీటీసీలు శాఖాపరంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థనాయుడు, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అందించిన ఫ్రెండ్స్ ట్రస్ట్



- 140 మందికి భోజన సదుపాయం

- సేవా కార్యక్రమాన్ని అభినందించిన తహసీల్దార్

**కదిరి,జూన్09.అక్షర టైమ్స్:** గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలుపుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండి, పుట్టబోయే శిశువులు సైతం సంపూర్ణ ఆరోగ్యంతో జన్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలుపుల మండల తహసీల్దార్ మురళీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథం హాజరై గర్భిణీ మహిళలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తల్లులు సమతుల్యమైన, పోషక విలువలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. సమాజంలోని అవసరమైన వర్గాల సంక్షేమం కోసం ఫ్రెండ్స్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మన్సూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధులు ముఖ్య అతిథులను దేవుని చిత్రపటాలతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది సహా సుమారు 140 మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అశ్రిత, సూపర్వైజర్ రామ్మోహన్, ట్రస్ట్ సభ్యులు బావాజీ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవకు అంకితభావంతో ఫ్రెండ్స్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## రీ-సర్వే ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ రవి నాయక్

రైతులు సహకరించి భూ హద్దులు చూపించాలని విజ్ఞప్తి



**నల్లచెరువు,జూన్09.అక్షర టైమ్స్:** నల్లచెరువు మండలం ఓరువాయి రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను తహసీల్దార్ రవి నాయక్ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా సర్వేయర్లు భూమిలోకి ప్రవేశించే ముందు గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ద్వారా ఈ-కేవైసీ నిర్వహించి రైతులకు ముందస్తుగా సమాచారం అందజేస్తారని వివరించారు. రైతులు తమకు సమాచారం అందిన వెంటనే పొలాల వద్ద అందుబాటులో ఉండి, తమ భూముల హద్దులను స్పష్టంగా చూపించి రీ-సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం విజయవంతం కావాలంటే రైతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. గ్రామంలో రీ-సర్వే పనులు సజావుగా కొనసాగుతున్నాయని, రైతుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.


## కిశోరి వికాసం బాల బాలికలకు సంరక్షణ ప్రతి ఒక్క తల్లిదండ్రుల బాధ్యత : సూపర్వైజర్ అరుణ




**ధర్మవరం,జూన్09.అక్షర టైమ్స్:** మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు , ప్రాజెక్టు డైరెక్టర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి సూచనల మేరకు "కిశోరి వికాసం" వేసవి ప్రత్యేక ప్రచారం-2026లో భాగంగా మే 1 నుంచి జూన్ 10 వరకు విజయవంతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా రావులచెరువు గ్రామం,ధర్మవరం రూరల్ నందు కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం గురించి స్థానిక సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ వికాసం యొక్క ముఖ్య ఉద్దేశం 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కిశోరుల సాధికారతే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషణ, బాలల రక్షణ చట్టాలపై అవగాహన, ఆర్థిక సాక్షరత, కెరీర్ మార్గదర్శనం, సైబర్ భద్రత, లైఫ్ స్కిల్స్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తారని స్థానిక అరుణ సూపర్వైజర్ తెలిపారు. అందులో భాగంగా బాలల పరిరక్షణ సమితి ఆనంద్ నుంచి వచ్చిన మాట్లాడుతూ ఈరోజున కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపు నందు కిషోర్ బాలికలు మరియు తల్లిదండ్రులకు అవగాహన అవగాహన కల్పిస్తూ ప్రస్తుత సమాజంలో పిల్లల పట్ల జరుగుతున్న దాడులు గురించి తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎలాంటి అవగాహన ఉండాలని తెలియజేశారు. కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అరుణ సూపర్వైజర్, మహిళా పోలీసులు, ఏఎన్ఎం , ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, విజయ, రామాంజనమ్మ , కిషోర్, బాలికలు పాల్గొన్నారు.

# గుండె లయ తప్పిందా.. పల్స్ ఫీల్డ్ అబ్లేషన్‌తో రక్ష








మన గుండె ప్రతి క్షణం లయబద్ధంగా పనిచేస్తుంది. సాధారణంగా ఆరోగ్యవంతుల్లో గుండె నిమిషానికి 60 నుంచి 100 సార్లు కొట్టుకుంటూ శరీరంలోని ప్రతి అవయవానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగడానికి గుండెలోని విద్యుత్ సంకేతాలు సమన్వయంతో పనిచేయాలి. అయితే ఈ లయ దెబ్బతింటే గుండె స్పందనలు అస్తవ్యస్తంగా మారతాయి. అలాంటి పరిస్థితుల్లో అత్యంత సాధారణంగా కనిపించే గుండె రిథమ్ వ్యాధినే 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఎఎఫ్ లేదా ఎఫిబ్) అంటారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింతగా పెరుగుతున్నది. ఒకప్పుడు అరుదుగా కనిపించిన ఈ వ్యాధి ఇప్పుడు భారతదేశంలో కూడా వేగంగా విస్తరిస్తున్నది. మధుమేహం, అధిక బరువు, రక్తపోటు, గుండెపోటు నేపథ్యం, నిద్రలో గురక సమస్యలు, జీవనశైలి మార్పులు వంటి అంశాలు ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే ఇది సాధారణ గుండె దడ మాత్రమే కాదు. అది స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. ఈ సమస్యను సమయానికి గుర్తించి, సరైన చికిత్స అందిస్తే పూర్తి స్థాయిలో రుగ్మతను అధిగమించవచ్చు. ఈ వ్యాధి నియంత్రణ కోసం ప్రస్తుతం 'పల్స్ ఫీల్డ్ అబ్లేషన్' అనే అత్యాధునిక చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అసలు ఈ గుండె లయ తప్పడానికి గల కారణాలేంటి? దాని వల్ల కలిగే అనర్థాలేంటి? ఈ సమస్యను గుర్తించే పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలు, 'పల్స్ ఫీల్డ్ అబ్లేషన్' చికిత్సా పద్ధతి పనితీరు, దానివల్ల రోగికి కలిగే ప్రయోజనాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

### ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటే..

గుండె లయ తప్పడాన్నే వైద్య పరిభాషలో ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటారు. గుండెలోని పై రెండు గదులను 'ఏట్రియా' అంటారు. సాధారణ పరిస్థితుల్లో ఇవి క్రమబద్ధంగా సంకోచించి రక్తాన్ని దిగువ గదులైన వెంట్రికల్స్‌కు పంపిస్తాయి. కానీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌లో ఈ గదులు వేగంగా, అసమానంగా కంపించడం ప్రారంభిస్తాయి. ఫలితంగా గుండె పంపింగ్ వ్యవస్థ సమన్వయం కోల్పోతుంది. దీనివల్ల రోగులకు గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తల తిరుగుడు, ఛాతీలో అసౌకర్యం, వ్యాయామ సామర్థ్యం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కొంతమంది రోగుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. అందుకే వైద్యులు దీనిని 'సైలెంట్ రిథమ్ డిజార్డర్'గా పేరొంటారు.

### కలిగే అనర్థాలు

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. గుండెలోని ఏట్రియా సమర్థంగా పనిచేయకపోవడంతో రక్తం నిల్వ ఉండి గడ్డకట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా 'లెఫ్ట్ ఏట్రియల్ అప్పెండేజ్ (లాయా)' అనే చిన్న సంచిలో రక్తం గడ్డకడుతుంది. ఈ గడ్డ విడిపోయి మెదడుకు చేరితే స్ట్రోక్ సంభవిస్తుంది. ఆరోగ్య అధ్యయనాల ప్రకారం, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఉన్నవారిలో స్ట్రోక్ ప్రమాదం సాధారణ వ్యక్తులతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు ఎకువగా ఉంటుంది. అంతేకాకుండా గుండె వైఫల్యం, జ్ఞాపకశక్తి క్షీణత, తరచూ ఆసుపత్రి చేరికలు, మరణాల రేటు కూడా పెరుగుతాయి.

02

ప్రధాన కారణాలు

అధిక బరువు

మధుమేహం

ఎక్కువ సేపు ఒకే చోట కూర్చునే జీవనశైలి

రక్తపోటు

స్లీప్ ఆప్నియా (గురక సమస్య)

మద్యం అధికంగా సేవించడం

గుండె జబ్బులు

వ్యాధిని గుర్తించే పద్ధతులు

సాధారణంగా 'ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (ఈసీజీ) పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారిస్తారు. కొన్ని సందర్భాల్లో సమస్య అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తే 24 గంటలు లేదా అంతకంటే ఎకువ కాలం పనిచేసే 'హోల్టర్ మానిటరింగ్' అవసరం అవుతుంది.

ప్రస్తుతం స్మార్ట్ వాచ్‌లు, ముఖ్యంగా ఈసీజీ సదుపాయం కలిగిన వేరబుల్ పరికరాలు కూడా అసాధారణ గుండె స్పందనలను గుర్తించడంలో సహాయ పడుతున్నాయి.

### చికిత్సా విధానాలు

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ చికిత్సలో ప్రధానంగా మూడు అంశాలు ఉంటాయి. అందులో ఒకటి స్ట్రోక్ నివారణ, రెండోది గుండె స్పందనల నియంత్రణ, మూడోది రోగి జీవన నాణ్యత మెరుగుదల.

స్ట్రోక్ నివారణ : సాధారణంగా ఏట్రియల్ ఫిబ్రిలేషన్ చికిత్సలో స్ట్రోక్ నివారణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో రోగి పరిస్థితి ఆధారంగా రక్తం గడ్డకట్టకుండా చేసే మందులు (అంటీకోగ్యులెంట్లు) ఇవ్వడం జరుగుతుంది. గతంలో చాలామంది ఆస్పిరిన్ సరిపోతుందని భావించేవారు. అయితే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ కారణంగా వచ్చే స్ట్రోక్ నివారణలో ఆస్పిరిన్ ప్రభావవంతం కాదని ఆధునిక వైద్య పరిశోధనలు స్పష్టం చేశాయి.

గుండె స్పందనల నియంత్రణ : ఏట్రియల్ ఫిబ్రిలేషన్ చికిత్సలో రెండో ప్రాధాన్యం.. గుండె స్పందనలను క్రమబద్ధీకరించడం. అంటే లయబద్ధంగా సాధారణ స్థితికి తీసుకురావడం. ఇందుకోసం అత్యాధునిక 'కాథెటర్ అబ్లేషన్' పద్ధతి అందుబాటులోకి వచ్చింది. గుండె స్పందనలను సాధారణ స్థితికి తీసుకురావడానికి గత రెండు దశాబ్దాల్లో అత్యంత విజయవంతమైన చికిత్సగా 'కాథెటర్ అబ్లేషన్' పురోగతి సాధించిందని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో రక్తనాళాల ద్వారా సన్నని కాథెటర్లను గుండెలోకి ప్రవేశపెట్టి, అసాధారణ విద్యుత్ సంకేతాలను ఉత్పత్తి చేసే ప్రాంతాలను నిర్వీర్యం చేస్తారు. ముఖ్యంగా పల్మనరీ వీన్‌ల ప్రాంతం నుంచి వచ్చే అసాధారణ సంకేతాలను అడ్డుకుంటారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియలో రెండు ప్రధాన పద్ధతులు ఉపయోగించేవారు. అందులో 1.రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ (వేడి ద్వారా) 2. క్రయోబెలూన్ అబ్లేషన్ (చల్లటి పరిస్థితులు). ఈ రెండు పద్ధతులూ సమర్థవంతమైనప్పటికీ, వేడి లేదా చలి ప్రభావం వల్ల అన్నవాహిక, నరాలు, రక్తనాళాలపై కొంత దుష్ప్రభావాలు ఏర్పడేవి.

**పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ :** ఏట్రియల్ ఫిబ్రిలేషన్ చికిత్సలో అత్యాధునిక పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ (పీఎఫ్ఏ) పద్ధతి ఒక విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిందని చెప్పవచ్చు. ఇది వేడి లేదా చల్లటి పరిస్థితులకు బదులుగా అతి స్వల్ప కాలం పాటు విద్యుత్ పల్స్‌లను ఉపయోగించి గుండె కండర కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ ప్రక్రియను వైద్య పరిభాషలో 'ఇర్రివర్సిబుల్ ఎలెక్ట్రోపొరేషన్' అంటారు. ఇందులో గుండె కణాల పొరలలో సూక్ష్మ రంధ్రాలు ఏర్పడి అవి నియంత్రితంగా పనిచేయకుండా మారతాయి. ఫలితంగా చుట్టుపకల ఉన్న అన్నవాహిక, నరాలు, రక్తనాళాలపై ప్రభావం పడకుండా ఉంటుంది.

01

**పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ ప్రత్యేకత :** పల్స్ ఫీల్డ్ అబ్లేషన్‌కు ఉన్న అతిపెద్ద ప్రయోజనం 'టిష్యూ సెలెక్టివిటీ'. అంటే గుండె కణాలపై ప్రభావం చూపుతూ ఇతర అవయవాలను ఎకువగా దెబ్బతీయదు. దీంతో సంప్రదాయ అబ్లేషన్‌లో అరుదుగా కనిపించే, అత్యంత ప్రమాదకరమైన 'ఏట్రియో-ఈసోఫేజియల్ ఫిస్టులా' వంటి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. అంతర్జాతీయ అధ్యయనాలు కూడా ఈ సాంకేతికత సురక్షితమని, సమర్థవంతమని సూచిస్తున్నాయి.

### కలిగే ప్రయోజనాలు

పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ వల్ల చికిత్సా సమయం తగ్గుతుంది. గతంలోని సంప్రదాయ అబ్లేషన్ ప్రక్రియకు 3 నుంచి 4 గంటల సమయం పట్టేది. కానీ, పల్స్ ఫీల్డ్ అబ్లేషన్ ప్రక్రియ సుమారు గంటలోనే పూర్తవుతుంది. ఫలితంగా అనస్థీషియా సమయం తగ్గుతుంది. రోగి త్వరగా కోలుకుంటాడు. తద్వారా దవాఖానలో ఎక్కువ రోజులు ఉండాల్సిన పరిస్థితి తగ్గుతుంది. చికిత్స అనంతరం చాలామంది రోగులు ఒక రోజులోనే ఇంటికి వెళ్తున్నారు. కొందరు చికిత్స జరిగిన మరుసటి రోజే సాధారణ పనులను ప్రారంభిస్తున్నారు.

ఈ జాగ్రతలు తప్పనిసరి

ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌ను నియంత్రించడంలో మందులు, చికిత్సలతో పాటు జీవనశైలి మార్పులు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. బరువు తగ్గేలా జాగ్రతలు తీసుకోవాలి రక్తపోటు నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి క్రమం తప్పని వ్యాయామం చేయాలి గురక/స్లీప్ ఆప్నియా చికిత్స తీసుకోవడం ఉత్తమం మధుమేహం నియంత్రణలో ఉండాలి

ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి